# విధి నా సారథి

## పొత్తూరి వెంకటేశ్వరరావు

(స్వీయచరిత్ర)

ఎమెస్కో

పొడుపు పొద్దు నుంచి వాలు పొద్దు వరకు

# ప్రస్థాన క్రమం


| | | |
|---|---|---|
| **1.** | **ఇది నా కథ, ఆత్మకథ** | **9** |
| | ఎందుకు ఈ రచన? | 12 |
| | చివురాకుల మొలక | 14 |
| | ఎన్ని తరాలను చూసిందో ఈ చెట్టు! | 23 |
| | చదువు చట్టు బండలు | 29 |
| | 'థాంక్స్' పాఠం | 39 |
| | పైన బిళ్ల ఎలా ఉంటుందో చూశారా? | 40 |
| **2.** | **పరువంలో ప్లస్సులూ, మైనసులూ** | **41** |
| | మెహబూబ్‌కి మెహిందీ: శరీరాల సంత | 54 |
| **3.** | **పత్రికారంగ ప్రవేశం** | **55** |
| | ఆంధ్ర జనతలో అక్షరాభ్యాసం | 57 |
| | ఆంధ్రభూమిలో ఏకాదశ వర్షాలు | 68 |
| | సంజీవరెడ్డి గారి ధర్మాగ్రహం | 69 |
| | బుల్‌డోజర్ మీద చిరుత పులి! | 73 |
| **4.** | **అద్దాల్లలో బిడ్డ** | **76** |
| | అమ్మ అన్నం తినరా, నిద్రపోరా? | 81 |
| | అందరిల్లు అవతరణ | 85 |
| **5.** | **ఆకాశవాణిలో నా వాణి** | **91** |
| | ఎర్రలైటు, గుండెదడ | 92 |
| | గణపతి కాదు, ఘనాపాఠి | 95 |
| | కృష్ణా ఎక్స్‌ప్రెస్ ప్రారంభం, కృష్ణమోహన్ దుర్మరణం | 95 |
| | నాకూ ప్రేమ లేఖలు | 97 |
| | ఫోర్త్ ఎస్టేట్ అంటే? | 98 |
| **6.** | **జర్నలిస్టుల తొలి కాలని** | **99** |
| **7.** | **కళాకారులతో కలసి మెలసి...** | **109** |
| **8.** | **ఎడిటరయ్యాను ఈనాడు పుణ్యాన** | **114** |
| | ఎందరో కొత్త జర్నలిస్టులు | 116 |
| | ప్రజల భాష – పత్రికల భాష | 121 |

| | | |
|---|---|---|
| | రిపోర్టింగ్ కూడా... | 126 |
| | నిష్క్రమణ తప్పలేదు | 129 |
| **9.** | **పెంచి పెద్ద చేసింది 'ప్రభ'** | **133** |
| | క్రెమ్లిన్‌లో నేను! | 137 |
| | ఇదీ నా నిజ స్థితి! | 140 |
| | వీక్లీ ప్రథమ స్థానం పోయింది, నేను బాధ్యుడనా! | 145 |
| | ఎన్.టి.ఆర్.ను మెచ్చిన నిజలింగప్ప | 149 |
| | ప్రభ వీక్లీ పాఠకులతో ఎన్.టి.ఆర్ | 153 |
| | ఎడిటరుగా ఇక చాలు | 162 |
| | 'మరెందుకూ పనికి రాడు, పేపర్లో పెట్టుకో!' | 164 |
| | పెన్షన్ ఇచ్చారు, వద్దని వ్రాసిమ్మన్నారు | 168 |
| | ఉద్యోగం ఎట్లా ఇవ్వవో చూస్తా! | 169 |
| **10.** | **యువర్ లార్డ్‌షిప్, సర్!** | **171** |
| | తెలుగులో తీర్పు | 172 |
| | రాజీనామా | 175 |
| **11.** | **ఉదయంలో ఒక ఏడాది** | **176** |
| | హోలీ-కల్దార్ ద్రవ్యాలు | 180 |
| **12.** | **వృత్తి-ప్రవృత్తి** | **181** |
| | జర్నలిజమే జీవితం | 183 |
| **13.** | **వాగ్దేవీ నమోస్తు తే!** | **184** |
| **14.** | **చరిత్రాత్మక శాంతి చర్చలు, నమ్మి వచ్చిన నక్సలైట్లు** | **187** |
| | సెంట్రల్ కమిటీతో వేదిక సభ్యులు | 196 |
| | పులులు వస్తాయి, భయపడ వద్దు! | 203 |
| | నమ్మి వచ్చిన నక్సలైట్లు | 206 |
| | చర్చలలో ఏమి జరిగింది? | 207 |
| | లాండ్ కమిటీలో నేను | 208 |
| | ఎవరు అడ్డుకొన్నారు? | 210 |
| **15.** | **శ్రీ వేంకటేశ్వర వైభవ స్పర్శ** | **212** |
| | ఎనిమిది కిరీటాలు | 216 |

| | | |
|---|---|---|
| | రాయలవారిచ్చిన కిరీటం ఏదీ? | 218 |
| | ఎందరు ఎన్ని దోచారో! | 222 |
| **16.** | **టి.టి.డి.ప్రచురణలలో, ధర్మ ప్రచారంలో** | **223** |
| | మహాభారత ప్రచురణ పర్వం | 227 |
| | పామరులు కారు, పండితులు! | 231 |
| **17.** | **పుట్టిన ఊరికి సేవ** | **234** |
| | 'పొత్తూరులో ఆశ్రమమా, మీకేమన్నా పిచ్చా!' | 237 |
| | చేయలేకపోయిన ఒక పని | 237 |
| | ప్రణవాశ్రమం | 249 |
| | ప్లాటు కొని పడిన పాట్లు | 243 |
| | కోతులు ఆడుకొంటున్నాయి! | 246 |
| | సర్ప సమ్మోహన మూలిక | 246 |
| **18.** | **అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ** | **247** |
| **19.** | **చైర్మన్ పదవీ, బుగ్గ కారు** | **251** |
| | పాత పత్రికల డిజిటైజేషన్ | 256 |
| | నియోలాజిజమ్స్ కమిటీ | 257 |
| | చెన్నై నుంచి తెప్పించిన మన గ్రంథాలు | 261 |
| **20.** | **అవిశ్రాంతం** | **263** |
| | డిస్ట్రిక్ట్ గెజిటీర్స్ | 264 |
| | తెలుగు విశ్వవిద్యాలయ పాలకమండలిలో | 265 |
| | బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం | 266 |
| | అవార్డులు ఇప్పించే కమిటీలలో | 267 |
| | నావీ ఓ రెండు...! | 268 |
| | సినిమాలకు కత్తెర | 269 |
| | పత్రకారులకు పురస్కారాలు | 270 |
| | రెండు ట్రస్టులు | 271 |
| | నిమ్స్ ఎథిక్స్ కమిటీ | 272 |
| | అకాడమీలకు ప్రాణం పోసి... | 273 |
| **21.** | **గ్రంథ రచన** | **275** |
| **22.** | **సత్కారాలు** | **285** |
| | ఆంధ్రా సర్క్యులర్ ఎవరి పని? | 292 |

| | | |
|---|---|---|
| **23.** | **మనిషి లోపలి మనిషి** | **293** |
| | వర్షించిన వాత్సల్యం | 297 |
| | వంశం, కుటుంబం | 298 |
| **24.** | **ప్రాంతాలు పంచి, ప్రేమను పెంచి...** | **303** |
| | ఇందిరాగాంధీకి లేఖలు | 304 |
| | 'ఏ బీ హోసక్తా, ఓ బీ హోసక్తా' | 306 |
| | ఆంధ్ర శబ్దం పట్ల వ్యతిరేకత ఎందుకు? | 308 |
| **25.** | **మనసున్న మనుషులు** | **311** |
| | ఎంత ధైర్యం! | 315 |
| | ఆమె ఇవ్వకపోతే 'ఇదీ లేదు' | 317 |
| | ఎన్.టి.ఆర్‌కు కోపం వచ్చింది! | 318 |
| | పార్టీని పోషించాము | 320 |
| | కృష్ణకాంత్ మానవీయత | 322 |
| | నంద్యాల జిల్లా ఎందుకు ఏర్పడలేదు? | 330 |
| | బిళ్లా బంట్రోతు లేకపోతే ఇంతే! | 332 |
| | శివుని ఆజ్ఞ లేనిదే ... అంటే ఇదేనా! | 333 |
| **26.** | **అధికార దండధరులు** | **337** |
| **27.** | **దృక్పథం** | **343** |
| | ఆలోచనలు ఎక్కడి నుంచి వస్తాయి? | 345 |
| | సృష్టి అంతా అద్భుతమే! | 347 |
| | మూఢమైన అవిశ్వాసాలూ ఉంటాయి | 352 |
| | మరణం అంటే... | 354 |
| **28.** | **మహనీయుల దర్శనం** | **357** |
| **29.** | **భారతీయ సంస్కృతి** | **363** |
| **30.** | **పండుటాకు రాలే ముందు** | **367** |
| | మాయదారి జబ్బు | 369 |
| | సాధన, ధ్యానం, జపం | 369 |
| | స్వప్న విహారాలు | 372 |
| **31.** | **సింహావలోకనం** | **374** |
| **32.** | **కృతజ్ఞతా కుసుమాలు** | **381** |
| **33.** | **శీర్షికా వ్యాఖ్య** | **382** |

# ఇది నా కథ, ఆత్మకథ

ఇది నా కథ, ఆత్మకథ. శ్రీజయ నామ సంవత్సరం, ఉత్తరాయణం, చైత్ర మాసం, శుక్ల పక్షం, ఏకాదశి, శుక్రవారం (2014 ఏప్రిల్ 11) నాడు ఈ రచనకు శ్రీకారం. ఇది నా కథ, ఆత్మకథ.

ఎత్తుగడలోనే సందేహం తలెత్తింది – 'ఇది కథ ఎలా అవుతుంది?' అని. నిజమే. కథ అంటే అందులో ఒకింత నిజం, చాలా కల్పన ఉంటుందని నైఘంటుకార్థం. నన్ను గురించి నేను చెప్పాలనుకొంటున్నది నా జీవిత వృత్తాంతం. అందులో కల్పన ఉంటే అది యథార్థ వృత్తాంతం కాదు. నేను వ్రాయదలచుకొన్నది యథార్థ చరిత్ర. దేశ చరిత్ర అయినా, మరొక చరిత్ర అయినా అందులో కల్పనలు ఉండరాదు. అర్ధసత్యాలు, అసత్యాలు వ్రాయకూడదు. అలా నియమ బద్ధంగా, నీతిమంతంగా వ్రాసినప్పుడే అది చరిత్ర అవుతుంది, గాథ అని కూడా అనవచ్చు. గాథ అంటే చరిత్ర అనే అర్థం ఉంది. తిరుపతి వేంకట కవులు తమ వ్యాస సంపుటాలకు 'కథలు–గాథలు' అని పేరు పెట్టారు. అందులో యథార్థ వృత్తాంతాలు ఉన్నాయి కనుక 'గాథలు' పదం కూడా వాడి ఉంటారు. నేను వ్రాయాలనుకొన్నది, వ్రాస్తున్నది నా జీవిత చరిత్ర, స్వీయ చరిత్ర. ఎవరికైనా దీనిని చదివే అవసరం ఏమి ఉంటుంది? ఎందుకు ఉంటుంది? నన్ను గురించి ఇతరులు తెలుసుకోవలసిన విశేషాలు ఏమి ఉంటాయి? ఎవరికైనా తెలుసుకొనటం వల్ల కలిగే ప్రయోజనం ఏమి ఉంటుంది? ఇవి నాకు నేను వేసుకొన్న ప్రశ్నలు. వివిధ రంగాలలో ఉన్నత స్థానాలు చేరుకొన్న గొప్పవారు స్వీయ చరిత్రలు వ్రాశారంటే అందులో కొత్త తరాలకు ఉపయోగపడే సమాచారం ఉంది. సమాజం తెలుసుకోవలసిన విశేషాలు ఉన్నాయి. వారెవరూ తమ గొప్పతనం చెప్పటానికి వ్రాశారని నేను అనుకోవటం లేదు. సాంఘిక, రాజకీయ, సాహిత్యాది రంగాల చరిత్రలలో భాగస్వాములు కనుకా, చరిత్ర నిర్మాతలు కనుకా వారు వ్రాశారు. స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి జాతీయ నాయకులే కాదు, తరువాత తరాల ప్రముఖులు ఆర్.వెంకట్రామన్, అబ్దుల్ కలామ్, ఐ.కె.గుజ్రాల్, ఎల్.కె.అద్వానీ ప్రభృతులూ తమ చరిత్రలను అక్షరబద్ధం చేశారు. యువకుడైనా క్రికెట్ వీరుడు యువరాజ్ కూడా స్వీయచరిత్ర వ్రాశారు.